క్లుప్తంగా

నిధులు కేటాయించాలి



వినతిపత్రం ఇస్తున్న నాయకులు

రామడుగు: మండల కేంద్రంలో భవన నిర్మాణ కార్మిక సంక్షేమ సంఘం భవనం కోసం ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని కోరుతూ సోమవారం సంఘం రామడుగు అధ్యక్షుడు కడారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నాయకులు చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ప్రదాన కార్యదర్శి పెద్దిగారి అనిల్, నాయకులు కడారి రమేష్, అయిలయ్య, శ్రీనివాస్, కాంతయ్య, కుమార్‌లు పాల్గొన్నారు.

సమ్మెకు సంఘీభావం



సంఘీభావం తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులు

గన్నేరువరం: మండల కేంద్రంలో నాలుగు రోజులుగా సమ్మె చేస్తున్న గ్రామ పంచాయతీ కారోబార్లు, కార్మికులకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు ఉపేందర్‌రెడ్డి, నాయకులు, ఉపసర్పంచ్ అల్లూరి శ్రీనాథ్‌రెడ్డి, బీసీ, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కొలుపుల రవీందర్, మాతంగి అనిల్, అలాగే గునుకులకొండాపూర్‌లో ఫీల్డ్ అసిస్టెంట్ హన్మాండ్ల యాదగిరి సోమవారం సంఘీభావం తెలిపారు. వారి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, మల్లేశం, భూపతి, సతీష్‌రెడ్డి, పరిపూర్ణచారి, అంజిరెడ్డి, కరుణాకర్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి, అనిల్, ప్రశాంత్ పాల్గొన్నారు.

బీజేపీ నాయకుల అరెస్ట్



అరెస్ట్ అయిన బీజేపీ నాయకులు

శంకరపట్నం: పెద్దపల్లి జిల్లాలో మంత్రి కేటీఆర్ పర్యటన సందర్భంగా సోమవారం మండలంలోని బీజేపీ నాయకులను కేశవపట్నం పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. అనంతరం నాయకులు తిరుపతిరెడ్డి, నరేశ్ తదితరులను సాయంత్రం వదిలిపెట్టారు.

చెక్కు అందజేత



చెక్కు అందిస్తున్న యూసుఫ్, తదితరులు

శంకరపట్నం: మండలంలోని కేశవపట్నం గ్రామానికి చెందిన గీతకార్మికుడు మార్క వీరన్నకు తాడి కార్పొరేషన్ నుంచి మంజూరైన రూ.15వేల చెక్కును సోమవారం అందజేశారు. వీరన్న ఇటీవల తాటిచెట్టు పైనుంచి పడడంతో తీవ్రగాయాలయ్యాయి. వైద్యఖర్చులకు చెక్కు మంజూరు కాగా బాధితుడి కుటుంబ సభ్యులకు బీసీ కార్పొరేషన్ జూనియర్ అసిస్టెంట్ యూసుఫ్ చెక్కుఅందజేశారు.

'బెదిరింపులు మానుకోవాలి'



చెల్పూరి రాములు

జమ్మికుంట: రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులను ఉద్యోగం నుంచి తొలిగిస్తామని ప్రభుత్వం బెదిరింపులకు పాల్పడటం మానుకోవాలని సీపీఎం జోన్ కమిటీ సభ్యులు చెల్పూరి రాములు అన్నారు. సోమవారం పట్టణంలో మాట్లాడారు. నాలుగేళ్ల క్రితం సీఎం కేసీఆర్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తామని ఇచ్చిన హామీని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. నిధులు, నియమాకాల పేరుతో అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ పంచాయతీ కార్యదర్శుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరైంది కాదని, ఇప్పటికైె న న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని కోరారు. సమ్మెకు పార్టీ పూర్తి మద్దతు తెలుపుతుందన్నారు. రెగ్యులరైజ్ చేయకుంటే ఆందోళనకు దిగుతామని అన్నారు.

అల్వాల కోటి రాజీనామా

- నుస్తులాపూర్ సొసైటీ చైర్మన్ పదవి నుంచి తప్పుకున్న వైనం
- తాత్కాలిక చైర్మన్‌గా రవీందర్ రెడ్డి నియామకం
- పంతం నెగ్గించుకున్న ఎమ్మెల్యే రసమయి బాలకిషన్



డైరెక్టర్లతో మాట్లాడుతున్న డీసీవో శ్రీమాల



మాట్లాడుతున్న జీవీ రామకృష్ణారావు



ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం భవనం

తిమ్మాపూర్: మండలంలోని నుస్తులాపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ అల్వాల కోటి రాజీనామా చేశారు. గతంలో సొసైటీలో మెజారిటీ డైరెక్టర్ పదవులు గన్నేరువరం మండలం నుంచే ఉండటంతో కోటి పదవి దక్కించుకున్నారు. ప్రస్తుతం ఎమ్మెల్యే రసమయి కనుసన్నల్లో డైరెక్టర్లంతా ఆయనపై అవిశ్వాసం ప్రకటించి, సంతకాలు చేసిన లెటర్‌ను గతంలోనే డీసీవోకు అందించారు. ఈ నేపథ్యంలో సోమవారం అవిశ్వాసం ఉండగా డీసీవో శ్రీమాల కార్యాలయానికి చేరుకున్నారు. అవిశ్వాసంలో ఓటమి తప్పదని గమనించిన కోటి స్వచ్ఛందంగా రాజీనామా చేశారు.

వ్యక్తిగత కారణాలతోనేనని ప్రకటన

వ్యక్తిగత కారణాలతోనే చైర్మన్ పదవికి రాజీనామా చేసినట్లు కోటి ప్రకటించారు. ఎమ్మెల్యే రసమయి ఆధ్వర్యంలో రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

తాత్కాలిక చైర్మన్ నియామకం

నుస్తులాపూర్ సొసైటీకి తాత్కాలిక చైర్మన్ గుజ్జుల రవీందర్ రెడ్డిని నియమించినట్లు డీసీవో తెలిపారు. నూతన చైర్మన్ నియామకం వరకు ఆయనే కొనసాగుతారని పేర్కొన్నారు.

ఎమ్మెల్యేతో రాయభారం?

చైర్మన్ పదవికి రాజీనామా చేసిన నేపథ్యంలో కోటితోపాటు ఆయన వెంట ఉన్న నాయకులు తమ భవిష్యత్ సందిగ్ధంలో పడుతుందని భావించి, ఇల్లంతకుంట మండలానికి చెందిన రాజన్నసిరిసిల్ల జిల్లా నేత ఇంట్లో ఎమ్మెల్యేతో రాయభారానికి వెళ్లినట్లు తెలిసింది. బెజ్జంకికి చెందిన నేతతోపాటు కోటి గత విషయాలు మనసులో పెట్టుకోకుండా రాబోయే ఎన్నికల్లో కలిసి పనిచేద్దామని చెప్పినట్లు సమాచారం. దీనికి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్లు తెలిసింది. కోటితో రాజీనామా చేయించడం ద్వారా ఎమ్మెల్యే తన పంతం నెగ్గించుకున్నారు.

కొత్త చైర్మన్‌గా 'గుజ్జుల'?

గతంలో నుస్తులాపూర్ సొసైటీ చైర్మన్‌గా గుజ్జుల రవీందర్‌రెడ్డిని ఎమ్మెల్యే ప్రకటించారు. కానీ అనూహ్యంగా కోటి నియామకం కావడంతో ఎమ్మెల్యే తన మాట నిలబెట్టుకునేందుకు రవీందర్‌రెడ్డిని గతంలో కరీంనగర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌గా నియమించారు. ఇటీవల ఆయన పదవీకాలం ముగియడంతో నుస్తులాపూర్ సొసైటీ చైర్మన్‌గా ఎన్నుకునే అవకాశం ఉంది. ఇందుకోసం బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు, మండల అధ్యక్షుడు, నుస్తులాపూర్ సర్పంచ్ రావుల రమేశ్ ఇంట్లో మంతనాలు జరిపారు. అందరూ ఎమ్మెల్యే మాటతో ఏకీభవించాలని నిర్ణయించారు.

కలిసికట్టుగా పని చేస్తాం..

మానకొండూరు నియోజవర్గ బీఆర్ఎస్‌లో ఎలాంటి వర్గాలు లేవని, అందరం కలిసికట్టుగా ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ గెలుపునకు కృషి చేస్తామని పార్టీ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకష్ణారావు తెలిపారు. నుస్తులాపూర్‌లోని సర్పంచ్ రావుల రమేశ్ నివాసంలో సమావేశం నిర్వహించి, మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో రసమయి గెలుపు ఖాయమని, కేవలం మెజారిటీ పెంచడమే లక్ష్యంగా పని చేస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, బీఆర్ఎస్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

కార్మికులకు వైద్య పరీక్షలు

శంకరపట్నం: మండలంలోని కేశవపట్నంలో సోమవారం కార్మికుల సంక్షేమ మండలి నుంచి కార్మికులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. రెండు రోజుల పాటు నిర్వహించే ఉచిత వైద్య శిబిరాన్ని కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని హుజూరాబాద్ సహాయ కార్మికశాఖ అధికారి చందన సూచించారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సమ్మయ్య, వైద్యుడు షాహీద్‌పాషా, తదితరులు ఉన్నారు.

గీతకార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ఇల్లందకుంట: గీతకార్మికుల సమస్యలు పరిష్కరించాలని సర్వాయి పాపన్న మోకుదెబ్బ గౌడ సంక్షేమ సంఘం జిల్లా యూత్ అధ్యక్షుడు సమ్మెట ప్రవీణ్‌గౌడ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో సంఘం ఆవిర్భావ దినోత్సవాల్లో భాగంగా కేక్ కట్ చేశారు. గీతకార్మికుల సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం గ్రామ అధ్యక్షుడు రావుల శివకుమార్‌గౌడ్, గుర్రం రమేష్, రావుల విజయ్‌బాబు, మోటపోతుల దేవేందర్, రఘు, సమ్మెట మొగిలి, రంగు సదానందం, ఒళ్ళాల శంకర్, పోశెట్టి పాల్గొన్నారు.

సమాచారం

జిల్లాలో నేటి కంటి వెలుగు శిబిరాలు

కరీంనగర్‌టౌన్: జిల్లాలో మంగళవారం 40 ప్రాంతాల్లో కంటి వెలుగు శిబిరాలు నిర్వహించనున్నట్లు డీఎంహెచ్‌వో లలితాదేవి ఒక ప్రకటనలో తెలిపారు. కరీంనగర్ పట్టణంలోని 2, 23, 24, 26, 38, 39, 43, 52, 54, 60వ డివిజన్లలో, హుజూరాబాద్ పట్టణంలోని 1వ, 13వ వార్డుల్లో, మండలంలోని రాజాపల్లి, ఇందిరానగర్‌లలో, జమ్మికుంట పట్టణంలోని 16వ వార్డు, మండలంలోని కోరపల్లి, పెద్దంపల్లి గ్రామాల్లో, వీణవంక మండలంలోని నర్సింగాపూర్, లలితాపూర్‌లలో, చిగురుమామిడి మండలంలోని సుందరగిరి, కొండాపూర్‌లలో, చొప్పదండి మండలంలోని ఆర్నకొండ, గుమ్లాపూర్, దేశాయిపేట్ గ్రామాల్లో, ఇల్లందకుంట మండలంలోని పాతర్లపల్లెలో, గంగాధర మండలంలోని గట్టుబూత్కూర్‌లో, రామడుగు మండలం వేదిరలో, కొత్తపల్లి మండలంలోని చింతకుంట, నాగుల మ ల్యాల గ్రామాల్లో, మానకొండూరు మండలంజగ్గయ్య పల్లె, నిజాయితీగూడెం గ్రామాల్లో, సైదాపూర్ మండలంలోని పెరుకపల్లి, ఘన్పూర్‌లలో, కేశవపట్నం మండలంలోని కన్నాపూర్, కాచాపూర్‌లలో, తిమ్మాపూర్ మండలంలోని మల్లాపూర్, వచ్చునూర్, గుండ్లపల్లి గ్రామాల్లో మొత్తం 40 కంటి వెలుగు బృందాలు పని చేస్తాయన్నారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

కార్యకర్తలు సైనికుడిలా పనిచేయాలి

ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి

హుజూరాబాద్/ఇల్లందకుంట: రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో హుజూరాబాద్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి సూచించారు. సోమవారం మండల కేంద్రంలో సర్పంచులు, ఎంపీటీసీల ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. హుజూరాబాద్ ఎమ్మెల్యే సీటును సీఎం కేసీఆర్‌కు గిఫ్ట్‌గా ఇవ్వాలని, పార్టీ బలోపేతానికి 16లోపు గ్రామ, మండల, మున్సిపాలిటీ పరిధిలో కమిటీలు వేస్తామని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాలను గడపగడపకూ వివరించాలని కోరారు. వ్యక్తిగత గ్రూపులకు తావులేకుండా పార్టీ అభివృద్ధి కోసం పాటుపడాలని, ఆయా కమిటీలను మానిటరింగ్ చేయడానికి ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, కేడీసీసీ జిల్లా ఉపాధ్యక్షుడు పింగిలి రమేశ్, సీనియర్ నాయకుడు పాల్నేని సత్యనారాయణరావు పర్యవేక్షిస్తారని వివరించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, తదితరులలు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ



చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమెల్యే సతీశ్‌కుమార్

చిగురుమామిడి: హుస్నాబాద్ నియోజకవర్గంలో ఇప్పటివరకు 11 వేల కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు అందజేశామని హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్ తెలిపారు. సోమవారం చిగురుమామిడి రైతు వేదికలో కల్యాణలక్ష్మి, సీఎం ఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ అనంతరం మాట్లాడారు.

నూతన భవనం ప్రారంభం

మండల కేంద్రంలో పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం భవనాన్ని కరీంనగర్ డైయిరీ చైర్మన్ చల్మెడ రాజేశ్వర్‌రావుతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఉమ్మడి జిల్లాలో డైయిరీ విజయవంతంగా కొనసాగుతోందని, రైతుల సంక్షేమం కోసమే పనిచేస్తోందన్నారు. రైతుల డబ్బులతోనే భవనం నిర్మించడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కొత్త వినీత, జెడ్పీటీసీ గీకురు రవీందర్, తహశీల్దార్ ముబీన్‌అహ్మద్, ఎంపీడీఓ నర్సయ్య, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు రాజిరెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ జంగ వెంకట్రమణారెడ్డి, వైస్ చైర్మన్ కరివేద మహేందర్‌రెడ్డి, రైతుబంధు జిల్లా కమిటీ సభ్యుడు కొండయ్య, సర్పంచులు లక్ష్మణ్, బోయిని శ్రీనివాస్, సన్నీల్ల వెంకటేశం, బీఆర్ఎస్ మండలశాఖ అధ్యక్షుడు మామిడి అంజయ్య,పాల ఉత్పత్తిదారుల సంస్థ అధ్యక్షుడు పన్యాల శ్రీధర్‌రెడ్డి, హుస్నాబాద్ మేనేజర్ చింతపూల నాగయ్య, సూపర్‌వైజర్ మల్లయ్య, డైరెక్టర్లు, పలువురు పాల్గొన్నారు.

పాఠశాలల అభివృద్ధికి 'మనఊరు–మనబడి'

ఎమ్మెల్యే సుంకె రవిశంకర్



పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే రవిశంకర్

గంగాధర: ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల ఏర్పాటుతో పాటు అన్నిరకాలుగా అభివృద్ధి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం మనఊరు–మనబడి కార్యక్రమం అమలు చేస్తోందని ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. మండలంలోని గర్శకుర్తి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో రూ.18 లక్షలతో అభివృద్ధి పనులను సోమవారం ప్రారంభించారు. ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్‌స్థాయి వసతులు కల్పించడమే ప్రభుత్వ ధ్యేయమని, మెరుగైన విద్య అందించడానికి ఇంగ్లిష్ మీడియం ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. రాష్ట్రంలో వెయ్యి గురుకులాలను ఏర్పాటు చేసి, ఒక్కో విద్యార్థిపై లక్ష రూపాయలకు పైగా ఖర్చు చేస్తుందన్నారు. మండలంలోని గర్శకుర్తి గ్రామానికి చెందిన ఎనిమిది మందికి మంజూరైన కల్యాణలక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి అందజేశారు. కార్యక్రమంలో సర్పంచు అలువాల నాగలక్ష్మి, ఎంపీటీసీ రజిత, వైస్ ఎంపీపీ కంకణాల రాజగోపాల్‌రెడ్డి, నాయకులు అలువాల తిరుపతి, రమేష్, కల్వకోట శ్రీనివాసరావు పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

అల్పాహారం అందజేత

కరీంనగర్‌రూరల్: కరీంనగర్ మండలంలోని బొమ్మకల్‌లో లయన్స్ క్లబ్ ఆఫ్ బొమ్మకల్ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ సిబ్బంది, హమాలీ కార్మికులకు సోమవారం అల్పాహారం అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ పురుమల్ల శ్రీనివాస్, క్లబ్ అధ్యక్షుడు చింతల కిషన్–లావణ్య దంపతులు, సభ్యులు పోగుల ఆంజనేయులు, చెట్టి జగన్, జోసెఫ్‌రెడ్డి, రాజేందర్, పూర్ణ, శ్రీధర్‌రావు, చక్రధర్ పాల్గొన్నారు.

సీఎం కప్ టోర్నమెంట్ విజయవంతం చేయాలి




మాట్లాడుతున్న ఎంపీపీ రాణి

హుజూరాబాద్‌రూరల్: ఈ నెల 15 నుంచి 17వ తేదీ వరకు నిర్వహించే మండల స్థాయి సీఎం కప్ టోర్నమెంట్‌ను విజయవంతం చేయాలని ఎంపీపీ రాణి కోరారు. సోమవారం పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసి న సమావేశంలో మాట్లాడారు. టోర్నమెంట్‌కు సంబంధించిన ఏర్పాట్లను అధికారులు వెంటనే పూర్తి చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో జెడ్పీటీసీ బక్కరెడ్డి, ఎంపీడీవో విజయ లక్ష్మి, మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, ఎస్ఐ రాజన్న, కౌన్సిలర్ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

చొప్పదండి: మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి క్రీడోత్సవాల సన్నాహక సమావేశం ఎంపీపీ చిలుక రవీందర్ అధ్యక్షతన నిర్వహించారు. ఎంపీపీ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయని, మండల స్థాయి క్రీడోత్సవాలను ఘనంగా నిర్వ హించాలని సూచించారు. చొప్పదండి బాలుర హై స్కూల్‌లో 100, 400 మీటర్స్ రన్నింగ్, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, సైనిక్ స్కూల్ రుక్మాపూర్‌లో ఫుట్‌బాల్ నిర్వహిస్తామని తెలిపారు. దిగ్విజయంగా నిర్వహించేందుకు అందరూ కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపీడీవోరాజ్ గోపాల్ రెడ్డి, ఎంఈవో వేణుకుమార్, ఎస్ఐ ఉపేంద్ర చారి, పాల్గొన్నారు.

బెంచీల వితరణ



గన్నేరువరంలో ఏర్పాటు చేసిన బెంచీలు

గన్నేరువరం: లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో దాతల సహాయంతో 40 బెంచీలను ఆదివారం మండలంలోని వివిధ గ్రామాల ముఖ్య కూడళ్లల్లో ఏర్పాటు చేశారు. 10 బెంచీలు గోపాల్‌పూర్ మాజీ సర్పంచ్ గొంటి సంతోష్ అందజేయగా మిగతావి మరో 12 మంది వారి కుటుంబ సభ్యుల స్మారకార్థం అందజేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు బొడ్డు సునీల్, బూర శ్రీనివాస్, కాంతాల కొండల్‌రెడ్డి, తేల్ల భాస్కర్, బూర రామకృష్ణ పాల్గొన్నారు.

జీపీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

కొత్తపల్లి: పంచాయతీ సిబ్బంది సమ్మె నాలుగో రోజుకు చేరింది. కరీంనగర్‌లోని కొత్తపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఎదుట గ్రామ పంచాయతీల కార్మికులు సోమవారం నిరసన తెలిపారు. జీవో 51 రద్దు చేయాలని, పంచాయతీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కారోబార్లు, సఫాయి కార్మికులు, ఎలక్ట్రీషియన్లు, పంపు ఆపరేటర్లు పాల్గొన్నారు.

కరాటే బ్లాక్ బెల్టుల ప్రదానం

కరీంనగర్ స్పోర్ట్స్: ఒకినావా మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో స్థానిక జ్యోతినగర్‌లోని నియోకిట్స్ ఫన్‌ల్యాండ్‌లో సోమవారం కరాటే పోటీ పరీక్షలు నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన చిన్నారులకు అకాడమీ చీఫ్ ఇన్‌స్ట్రక్టర్ వసంత్‌కుమార్ బ్లాక్ బెల్టులను ప్రదానం చేశారు. చిన్నారుల శారీరక, మానసిక ఉల్లాసానికి మార్షల్ ఆర్ట్స్ దోహదపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఇన్‌స్ట్రక్టర్ అల్లె రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్లకు డీఎస్పీ నాయకుల వినతి



హుజూరాబాద్: వినతిపత్రం ఇస్తున్న నాయకులు



జమ్మికుంటలో...

హుజూరాబాద్: పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం తహసీల్దార్ కోమల్‌రెడ్డికి ధర్మ సమాజ్ పార్టీ (డీఎస్పీ) నాయకులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. దేశ పౌరులందరికీ భారత రాజ్యాంగం గ్రంధాలను ఉచితంగా పంపిణీ చేస్తూ రాజ్యాంగంపై అవగాహన కల్పించాలని కోరారు. కార్యక్రమంలో వెంకటేష్, రాజు, ఒంకార్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

జమ్మికుంట: ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు తహసీల్దార్ రాజేశ్వరికి సోమవారం వినతిపత్రం అందజేశారు. రాజ్యాంగం పట్ల అవగాహన లోపం కారణంగా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సమస్త హక్కులు భారత రాజ్యాంగం ద్వారా అనుభవిస్తున్నామని, రాజ్యాంగాన్ని ప్రతి పౌరుడికి అందించే బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందన్నారు. అందించని పక్షంలో ధర్నా కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మండల ప్రచార కమిటీ సభ్యులు రవితేజ, సందీప్, మహేశ్, రవికుమార్, సతీష్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు శిబిరాలు ప్రారంభం



కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ



చిగురుమామిడి: కొండాపూర్‌లో...

శంకరపట్నం: మండలంలోని కన్నాపూర్‌లో సోమవారం కంటి వెలుగు శిబిరాన్ని జెడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు రమణారెడ్డి, రవి, ఎంపీటీసీ భాగ్యలక్ష్మి, ఉపసర్పంచ్ కుమర్, వార్డు సభ్యులు, వైద్యసిబ్బంది ఉన్నారు.

చిగురుమామిడి: కంటి వెలుగు శిబిరాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మెడికల్ ఆఫీసర్ ధర్మానాయక్ కోరారు. సోమవారం మండలంలోని కొండాపూర్‌లో కంటి వెలుగు శిబిరాన్ని సర్పంచ్ పెద్దపల్లి భవానిఅరుణ్‌కుమార్ ప్రారంభించారు. కార్యక్రమంలో క్యాంపు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నిర్మల, హెల్త్ సూపర్‌వైజరు పద్మ, ఏఎన్ఎంలు రాణి, మమత, వార్డు సభ్యులు బాబు, సదయ్య, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం

శ్రీలక్ష్మీ చెన్నకేశవస్వామికి వెండి బహూకరణ

జమ్మికుంట: మున్సిపల్ పరిధి అబాది జమ్మికుంటలోని శ్రీలక్ష్మీచెన్నకేశస్వామివారికి పట్టణానికి చెందిన రావికంటి లక్ష్మిరాజయ్య దంపతులు పెళ్లిరోజు సందర్భంగా స్వామివారికి తొడుగుల నిమిత్తం పావుకిలో వెండిని సోమవారం ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులు ఆకుల రాజేందర్, మూదం తిరుపతి, ఆకుల శ్రీనివాస్, మాధవి, శ్రీలత, సులోచన, పద్మ, లక్ష్మి, గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా హనుమాన్ శోభాయాత్ర

మున్సిపల్ పరిధి అబాది జమ్మికుంటలో హనుమాన్ శోభాయాత్ర ఆదివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా రామలింగేశ్వరస్వామి(శివాలయం), మడేలశ్వర, శ్రీలక్ష్మీచెన్నకేశవస్వామి, బద్దిపోచమ్మ, అభయాంజనేయ దేవాలయం, బొడ్రాయి, భూలక్ష్మి, మహాలక్ష్మి దేవాలయాల మీదుగా హనుమాన్ భక్తుల నృత్యాలు, మహిళలు కోలాటాలతో యాత్ర అంగరంగా వైభవంగా సాగింది. కార్యక్రమంలో పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయం అధ్యక్షుడు పొనగంటి మల్లయ్య, కౌన్సిలర్ దయ్యాల శ్రీనివాస్, భోగం సుగుణ, రామలింగేశ్వరస్వామి ఆలయ అధ్యక్షుడు సదాశివుడు, చెన్నకేశస్వామి నిర్వహణ కార్యదర్శి ఆకుల రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

బీరప్ప ఉత్సవాల్లో ఎమ్మెల్యే



హనుమాన్ భక్తుల శోభాయాత్ర



బీరప్ప పట్నాల కార్యక్రమంలో ఎమ్మెల్యే రవిశంకర్

రామడుగు: మండలంలోని వెలిచాల గ్రామంలో నిర్వహిస్తున్న బీరప్ప పట్నాల ఉత్సవ వేడుకల్లో సోమవారం చొప్పదండి ఎమ్మెల్యే రవిశంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవాలయంలో ప్రత్యేకంగా బీర్ల పూజారులతో కలిసి పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో రామడుగు, కొక్కెరకుంట సింగిల్ విండో చైర్మన్లు వీర్ల వేంకటేశ్వర్‌రావు, ఒంటెల మురళీకృష్ణారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ మామిడి తిరుపతి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంట్ల జితేందర్‌రెడ్డి, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు శుక్రుద్దీన్, నాయకులు వీర్ల రవీందర్‌రావు, కలిగేటి లక్ష్మణ్ బీరప్ప ఉత్సవ నిర్వహణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.